# పాము

## నూకల సీతారామారావు

"పాము, పాము"అన్న ప్యూను వీరయ్య అరుపుతో స్టేట్ బ్యాంక్‌లో దాదాపు పదకొండు గంటల సమయంలో వివిధ పనుల మీద బ్యాంకు కొచ్చిన ఖాతాదార్లే కాకుండా బ్యాంక్ మేనేజర్ ఒకటవ సత్యమూర్తి,
క్యాషియర్ రెండవ సత్యమూర్తి, గుమస్తా మూడవ సత్యమూర్తి గబుక్కున క్రిందున్న కాళ్ళు తీసి కుర్చీ మీద పెట్టుకున్నారు వాళ్ళ వాళ్ళ స్థానాల్లో.

కౌంటర్ ముందు నిల్చుని ఏదో చెక్కుమీద సంతకం పెడ్తున్న అనూరాధ చీరకుచ్చెళ్ళు సర్దుకొని బ్యాంక్ బయటకి గెంతింది భయంతో.

"బారెడుందండీ, నాగుపాములాగే వుందండి, చుట్టచుట్టుకుని పడుకునుంది లోపల క్యాష్‌రూమ్‌లో—యిప్పుడెలా?"—అంటున్నాడు వీరయ్య.

చూస్తూవుండగానే బ్యాంకంతా నిర్మానుష్యమయింది. ఎవరో మిగిలున్న ఒకరిద్దర్నికూడ రెండవ సత్యమూర్తి బయటకి పంపిస్తున్నాడు భయంతో ముఖం మీద పట్టిన చెమటని తుడుచుకుంటూ.

"ఇవ్వాళ డబ్బు బ్యాంక్‌లో కట్టకుంటే మా టెండర్ గతేంకాను?.."

"ఇవ్వాళ పేమెంట్ చెయ్యకుంటే ఎలక్ట్రిసిటీ కట్ అవుతుందయ్యా మా ఫ్యాక్టరీలో"—అంటున్నారు ఆ మిగిలిన యిద్దరూ.

"ఏమిటండీ మీరు మాట్లాడేది? బ్యాంక్‌లో పాముచ్చి మేము హడలెత్తి ఛస్తూవుంటే మీరేమిటండీ పానకంలో పుడకలా—"అన్నాడు మూడవ సత్యమూర్తి.

ఆ స్టేట్ బ్యాంక్ బ్రాంచిలో మొట్టమొదట్నించి రెండవ సత్యమూర్తి క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఓరోజు మరో సత్యమూర్తన్న పేరున్న పెద్ద మనిషిని మేనేజరుగా వేసినప్పుడు వాళ్ళపేర్లగురించి వున్న తికమక చాలారోజులవరకూ వాళ్ళని నానా యిబ్బందుల్లో పెట్టింది. ఒకసారి క్యాషియర్‌గారి భార్య టెలిఫోన్ చేసినప్పుడు "గుడ్‌మార్నింగ్ డార్లింగ్"—అన్నాడు మేనేజరు సత్యమూర్తి తనకు పెళ్ళాంని పిలిచే మామూలు అలవాటుతో.

"ఎవరయ్యా నువ్వు, వాగుతున్నావ్"—అని క్యాషియర్‌గారి భార్య అరుపుతో తప్పు తెలుసుకున్నాడు మేనేజరు మూర్తి.

ఇంకోసారి ఏదో డబ్బు యింట్లో మరచిపోయేరని ఎవరితోనో బ్యాంక్‌కి మేనేజర్ మూర్తి భార్య డబ్బు పంపితే, అది కాస్తా క్యాషియర్ మూర్తిచేతిలో పడ్డది. సమయానికెవరో పంపిన డబ్బేకదా అని ఆయన అదేరోజు జల్సాగా బుడ్డి కొట్టేడు తన మిత్ర బృందంతో

చివరికి హెడ్డాఫీసు వాళ్ళుకూడ ఈ తికమకకి ఏమాత్రం అతీతం కాకుండా మేనేజరు మూర్తి లీవుని క్యాషియర్ మూర్తి అకౌంట్‌లో, క్యాషియర్ లీవు మేనేజరు అకౌంట్‌లో వ్రాయడంవంటి తప్పులు తరచు చేస్తూనే వుండేవారు.

ఇంతలో, మూలుగుతున్న నక్కమీద తాటికాయ పడ్డట్టు, ఓ రోజున ప్రొద్దునే బెల్లంపల్లి నుండి బదిలీ అయివచ్చి రిపోర్ట్ చేసేడు గుమాస్తా సత్యమూర్తి.

అంతే! మేనేజర్ మూర్తి, క్యాషియర్ మూర్తి వాళ్ళలో వాళ్ళే తర్కించుకుని హెడ్డాఫీసుకి టెలిఫోన్‌చేసి వాళ్ళ బాధ చెప్పకుందామని నిర్ణయించారు.

మేనేజర్ మూర్తిగారు టెలిఫోన్ చేసేరు, వాళ్ళ ప్రాంతీయాధికారి (రీజనల్ మేనేజర్)తో మాట్లాడుదామని.

"హల్లో! నేను మూర్తినండి, బొల్లారం బ్రాంచినుండి..!"

"ఎంటయ్యా మూర్తీ! నీకు బుద్ధుందా? క్యాషియర్‌వైయ్యుండీ, చీటికి మాటికి లీవ్ అప్లయి చేస్తే రిలీవర్‌ని పంపలేక మేం చావాలా? నీక్కావలసిన లీవంతా ఏదో ఒక్కసారి తీసుకుని...."

మేనేజర్ మూర్తికి పరిస్థితర్థమైంది.

"సార్...సార్...నేనా మూర్తిని కాదండీ. నేను మేనేజరు మూర్తినండి"—అన్నాడు.

ప్రాంతీయాధికారిగారు 'సారీ'చెప్పింతర్వాత మొదలు పెట్టేడు మేనేజరు మూర్తి, అసలు కథ.

"సార్! యిప్పటికే మేము యిద్దరు సత్యమూర్తుల పాలనలో ఈ బ్రాంచిలో సత్యం మూడు పాదాల నడుస్తూ వుంటే, మళ్ళీ ఈ మూడవ సత్యమూర్తెవరు సార్, మా ప్రాణం తియ్యడానికి, మా బ్రాంచికింకెవర్నయినా వెయ్యండి సార్"—అన్నాడు మేనేజరు మూర్తి బ్రతిమాలుతూ.

క్యాషియర్ మూర్తి, క్రొత్త సత్యమూర్తి, ఎదురుగ్గా నిలబడి ఆసక్తితో వింటున్నారు మేనేజరు, ప్రాంతీయాధికారిగార్ల సంభాషణ.

ప్రాంతీయాధికారేమి చెప్పారో ఏమో, మేనేజరు మూర్తిగారి ముఖకవళికలు మారిపోయేయ్. గుమాస్తా సత్యమూర్తి మొహంకేసి చూస్తూ నవ్వుతున్నాడు. సరేసార్! థ్యాంక్యూ—అంటూ టెలిఫోన్ పెట్టేశాడు.

వెళ్ళిమీ సీట్లో కూర్చోండి అంటూ గుమాస్తా మూర్తిని పురమాయించి, క్యాషియర్ మూర్తితో అన్నాడు మేనేజరు మూర్తి— "వీడు జనరల్ మానేజర్ క్యాండిడేటుటయ్యా, ఈ బ్రాంచి ప్రక్కనే వీడి యిల్లు. వీడి బదిలీ మనవల్లకాదు. అంతే, మన పాట్లు తప్పవు"—అంటూ నుదురు పట్టుక్కూర్చున్నాడు మేనేజరు మూర్తి.

"ఒక ఐడియా సార్"— అన్నాడు కాయషియరు మూర్తి.

"ఏమిటీ"—అన్నట్టు చూసేడు మేనేజరు మూర్తి.

"మనముగ్గురం మనపేర్లకి ముందు ఏదోగుర్తుకి తగిలించుకుంటే మన కష్టాలు గట్టెక్కుతాయి.

"మీ పేరు ఒకటవ మూర్తి; నాపేరు రెండవ మూర్తి;" అన్నాడు మేనేజరు వంక చూస్తూ. "మన గుమాస్తా పేరు మూడవ మూర్తి", అన్నాడు రెండవ మూర్తి తనేదో క్రాస్ పజిల్ సాల్వ్ చేసినట్టు పోజుపెట్టి.

"భేషుగ్గా వుంది. నీ ఐడియా అమోఘం"అన్నారు ఒ.మూ.

క్యాష్ అంతా క్యాష్ రూం లోనే వుందండీ.

ఇప్పుడెలా అన్నాడు రెం.మూ, ఒ.మూ. ఈ లోకంలో తిరిగి పడ్డాడు.

లాభం లేదం డి. ఈ ప్రక్క వీధిలోనే పాముల్ని పట్టే వాడెవరో వున్నార్ట, పిలుచుకొస్తా అంటూ బయటికెళ్ళాడు వీరయ్య.

"తొందరగా రావయ్యా బాబూ, మళ్ళీ అది బయటకొచ్చి ఎప్పుడు బుస కొడ్తుందో"—అన్నాడు మూ.మూ.

'రాకుంటే నేనేమన్న ఆ పాములోనితో పరాశికాలాడుకుంటూ కూర్చుంటానా?'—అంటూ బుస్సుమన్నాడు వీరయ్య.

వీరయ్య అలా అప్పుడప్పుడూ అరుస్తూనే వుంటాడు.

ప్రాంతీయాధికారేమి చెప్పారో ఏమో, మేనేజరు మూర్తిగారి ముఖకవళికలు మారిపోయేయ్. గుమస్తా సత్యమూర్తి మొహంకేసి చూస్తూ నవ్వుతున్నాడు. సరేసార్! థ్యాంక్యూ — అంటూ టెలిఫోన్ పెట్టేశాడు.

పిచ్చెక్కి కాదు వాడు వాళ్ళ యునియన్‌లో కమిటీ మెంబరు—అందుకూ!

వీరయ్య బయటికెళ్ళేడు.ముగ్గురుమూర్తులూ అలా వాళ్ళ వాళ్ళ సీట్లలో కూర్చున్నారు ఏం చేయాలో తోచక, కాళ్ళు రెండూ పైన పెట్టుకొని.

ఇంతలో 'హాయ్' అని పెద్దగా అరిచేడు రెం.మూ.

ఏమిటీ!పాము బయట కొచ్చిందా అని మిగతా మూర్తులు అడిగేరు రెం.మూ.దగ్గఱకి గబగబా వెళ్తూ.

తీరా చూస్తే, ఏదో కాగితం గాలికెగిరి రెండవ మూర్తి కాలికి చల్లగా తగలడంతో 'హాయ్' మని బెదిరాడు.

"అలా క్యాష్ రూమ్ దగ్గఱ కూర్చొని అలా మమ్మల్ని చంపేకన్నా, యిలా బయట కూర్చోవచ్చుగా"—అన్నాడు మేనేజరు.

చుర చురా చూస్తు, క్యాషియర్ క్యాష్ రూమ్ ప్రక్కనుండి వచ్చి బయట హాలులో కూర్చున్నాడు.

టెలిఫోన్ మ్రోగింది.

మేనేజరుగారు టెలిఫోన్ ఎత్తారు.

ఎవరిదో సంభాషణ.

"అవునండీ.స్టేట్ బ్యాంకే! మీకే మూర్తి కావాలండీ? ఒకటవ మూర్తా? రెండవమూర్తా? మూడవ మూర్తా?"

"ఏమిటీ? ఇది బ్యాంకా లేకుంటే సత్య హరిశ్చంద్ర నాటకమా? ముగ్గురు ముగ్గురేసి వుండటానికి అంటారా? అధిక ప్రసంగం మాని అసలు విషయానికి రండి .

"ఏమిటీ, మీక్కావలసిన మూర్తి పొట్టిగా వుంటాడా?

సారీ! మేం ముగ్గురం పొట్టే.

ఆయన బి.ఏ.నా? సారీ! ఐతే నే నేమి ఎస్.ఎస్.సిని కాదండీ, నేనూ బి.ఏనే.

అటుప్రక్క గొంతు...అయితే మీ ముగ్గరికీ మెల్లకన్నుందా?—అన్నాడు కోపంగా.

మెల్లకన్నా? మొదలే అలా చెప్పకపోయారా...

అంటూండగానే మూడవ మూర్తి రూమ్‌లోకి రావడంతో ఆయనికి టెలిఫోన్ అందించేడు.


మూడవ సత్యమూర్తికి కొంచెం మెల్ల.

వీరయ్య తిరిగొచ్చేడు, ఒక్కడే.

"ఏడయ్యా పాములాడు?" అన్నాడు క్యాషియర్ భయంగా.

ఇవ్వాళే నాలుగు చోట్ల ఈ చుట్టు ప్రక్కల్లోనే పాములొస్తే వెళ్ళేట్టండీ, రేపటిదాకా రాడుట"—అన్నాడు వీరయ్య

"చచ్చేంరా భగవంతుడా ఇప్పుడెలా అయితే. ఈ బ్యాంక్ చుట్టూ ఒకటికాదు, ఎన్నో పాములు తిరుగుతున్నాయన్నమాట. ఇప్పుడెలా?...అన్నాడు



మెల్లమూర్తి.

ఎవరో నోము నోచుకుని మాట తప్పుంటారు, అందుకే ఈ పాము వెంట పడింది, అన్నాడు వీరయ్య.

పోయిన నెలలో ముప్పై గంటల ఓవర్ టైం వస్తే, నల్లకుంటలో వున్న గుట్టలో పాలుపోయిస్తానని మొక్కుకుని,తీరా ఓవర్ టైం వచ్చేసరికి పాముకి పాలు మరచి, తనుమాత్రం రోజూ ఒక బీరకాయ (బీరుకి మరో పేరు) కొట్టి యింటికెళ్ళిన రెండవ మూర్తి ఒక్కసారి చలించేడు.

హైదరాబాదు బదిలీ అయితే వెయ్యిదేవుళ్ళకి వెయ్యి ప్రామిస్‌లు మొక్కుకున్న తన భార్య లిస్టులో ఈ నాగరాజుకూడా వున్నాడేమోనని మేనేజరు మూర్తి భయపడ్డాడు.

మెల్లమూర్తి బ్రహ్మచారి కావటాన యిలాంటి సమస్యలింకా రానట్టుంది.

ఇంతకీ ఆ రోజు అలా పామాలోచన తోటి సాయంత్రమయింది. మొత్తానికతి కష్టం మీద బ్యాంక్‌కి తాళం వేసి బయట పడ్డారు మూర్తిత్రయం.

ఆ పామూలాడికి మందుకొట్టిస్తే కాని వాడు రాడని చెప్పి, ఒక్కొక్కరి దగ్గిరా పదేసి రూపాయలు చెక్కేసి వీరయ్య పోయి కూర్చున్నాడు కల్లుపాకలో మిరపకాయబజ్జీలు తీసుకుని.

ఇద్దరు మూర్తులు మొక్కుకున్నారు రెండు రోజుల్లో పుట్టలో పాలు పోయిస్తామని.

మూడవమూర్తివురఫ్—మెల్లమూర్తి మాత్రం కొడుకు పుడ్తే నాగరాజు, కూతురపుడ్తే నాగకుమారి అని పేరు పెట్టుకుంటానని మొక్కుకున్నాడు. కనీసం ఈ మొక్కు పుణ్యానైనా పెళ్ళౌతుందేమోనని, కళ్ళునులుముకుంటూ.

ఎలాగో ఆ దినం గడిపి బ్యాంక్ చేరుకున్నారు మర్నాడు మూర్తిత్రయం.

వాళ్ళ వేషాలు చూస్తే, వాళ్ళలో వాళ్ళకే నవ్వొచ్చింది.

ఎప్పుడూ చెప్పులు తప్ప బూట్లు వెయ్యని మె.మూ.,ప్రొద్దున్నే 'బాటాకి' వెళ్ళి, మూటనలభై రూపాయలు పెట్టి బూట్లు కొనుక్కుని అక్కడే తొడుక్కుని, చెప్పులు పొట్లంలో పెట్టి, బ్యాంక్‌కి వచ్చాడు.

ఇంట్లో బూట్లూ లేవు. కొందామంటే డబ్బు లేక, ఎప్పటివో పాతవి "గమ్ బూట్స్"

(మోకాళ్ళవరకు వుండి, వానాకాలంలో వాడేవి)

తొడుక్కుని బ్యాంకులో తయారు. రెం.మూ.

సాక్స్ లేకుండా తెల్లని కాన్వాస్ బూట్లేసుకుని మెల్లమూర్తి కౌంటరు మీద కూర్చున్నాడు కాళ్ళుపైకి పెట్టుకుని.

వాళ్ళందరి వాలకాలు చూసి వీరయ్య విరగపడి నవ్వుతున్నాడు.

ఎందుకయ్యా ఆ నవ్వు అన్నాడు, రెం.మూ. తనబూట్ల వంక చూస్తూ.

"నవ్వకేం చెయ్యాలయ్యా నీ వాలకం చూస్తే" అన్నాడు వీరయ్యా తిరిగి నవ్వుతూ.

అవునయ్యా! పాము కరచి, చచ్చింతర్వాత పెళ్ళాం పిల్లలూ ఏడ్చేకన్నా, ఎవరో బయటివాళ్ళు యిప్పుడు నవ్వడంలో తప్పేమీ లేదు—అన్నాడు కాషియర్ మూర్తి.

ఇంతలో పాములు పట్టే వాడొచ్చేడు. చేతిలో బుట్టు ంది. పెద్ద బొట్టు పెట్టుకున్నాడు. కొంచెం నిషాలో వున్నట్టున్నాడు.

"ఎక్కడండీ పాము" అన్నాడు

ఒ.మూ.వాడికి క్యాష్ రూమ్ చూపించేడు. వాడు బుట్టలోంచి బూరాతీసి గుంభ్రంగా తలూపుతూ పాట వాయిస్తున్నాడు."చూస్తూ వుండండి. ఐదు నిమిషాల్లో ఆ పాము నా బుట్టలో అలా బుద్దిగా పాకుతూ వచ్చేస్తుంది"—అని కోస్తున్నాడు ఆ పాములాడు.

ఐదు నిమాషాలు కాదుకాని ఓ అరగంటసేపు వాడు వాయిస్తునే వున్నాడు ఆ బూరాతో. పాము మాటెలావున్నా, చుట్టూ జనం మూగేరు ఏదో వింత చూస్తూన్నట్టు.

పాము రాలేదు,

"కట్ల పామేమోనండి. నాగుపామైతే వచ్చేదే కాని, కట్లపాముకి ఈ పాట చెవిన పట్టదండీ"—అన్నాడొకడు.

"వుండవయ్యా నువ్వు. విషయాన్నింకా కాంప్లికేట్ చెయ్యకయ్యా, యిప్పటికే భయంతో ఛస్తూంటే" అని అరిచాడు మెల్లమూర్తి, వూడిపోతున్న కాన్వాస్ బూట్ల లేసు కట్టుకుంటూ.

ఇంకో అరగంట గడిచింది.

పాము మాత్రం బయటకి రాలేదు.

పాములాడు మాత్రం ఆ పాట నింకా తీవ్రస్థాయిలో వాయిస్తున్నాడు.

వీరయ్య బయట కూర్చుని దమ్ము కొడ్తున్నాడు.

ఇంతలో యిదంతా గమనిస్తున్న ఒక ఖాతా దారుడు ధైర్యం చేసి, క్యాష్ రూమ్ తెరిచేడు.

నిశ్శబ్దం.

రెండు నిమిషాలయింద.

నిశ్శబ్దం.

ధైర్యం చేసి లోపలి కడుగు పెట్టేడు.

ఒకటవ మూర్తి గంభీరంగా కూర్చున్నాడు సీట్లో కాళ్ళుపైకి పెట్టుకుని బూటైన్నా విప్పకుండా.

రెండవ మూర్తి గేటు దగ్గఱ నిలబడ్డాడు పాము బయటకొస్తే, పరుగులంకించుకుందామని.

మెల్ల మూర్తి ఆ గుంపులో నిలబడున్న మిస్.అనూరాధ వంకే చూస్తున్నాడు,ఆ అమ్మాయికి పెళ్ళయి, కొడుకుపుడ్తే ఆ పుట్టబోయే కొడుకు పేరు నాగరాజైతే బావుండునని.

ధైర్యం చేసిన ఆ ఖాతాదారుడు క్యాష్ రూంలోకి వెళ్ళి అప్పుడే మూడు నిమిషాలైంది. బయటకి రాలేదు.

అంతా సస్పెన్స్ మయం.

"ఏడిసినట్టుంది మీ వరుస" అంటూ కోపంతో అరుస్తూ బయటకొచ్చేడు చేత్తో ఓ త్రాడు పట్టుకుని మరో రెండు నిమిషాల తర్వాత.

"ఈ త్రాడుని చూసి పామని భయపడ్తే ఎలాగండీ?" అన్నాడు కోపంతో.

...ఆ—అన్నాడు ఒకటవ మూర్తి

"త్రాడా! అయితే పామూగీమూ ఏమీలేదన్న మాట"—అన్నాడు రెండవ మూర్తి.

బయటికెళ్తున్న మిస్.అనూరాధ వంకే చూస్తున్నాడు మెల్లమూర్తి, ఈ పాముధ్యాసే మరచి.

వీరయ్య త్రాగుతున్న చుట్ట ఘుమ ఘుమ లాడుతూ వుంటే మగతగా కళ్ళు మూసుకున్నాడు.

పాములాడు పాటాపి, మూట సర్దుకుంటున్నాడు.

టెలిఫోన్ బెల్ మ్రోగితే రిసీవరెత్తి,

"హల్లో ఒకటవమూర్తి స్పీకింగ్"—అంటున్నాడు మేనేజరు మూర్తి.

*



ఏది

అది లా కాలేజీ.

క్లాసులో లెక్చరర్‌వి ఈ ప్రశ్న వేశాడు వినయ్.

"విజమేది? వమ్మకమేది?"

"విజం వీ తల్లి. వమ్మకం వీ తండ్రి" అవి సమాధావం చెప్పాడు లెక్చరర్.

—డి.సీతాదేవి (తెవాలి)

